క్లుప్తంగా

ఒకరికి పాజిటివ్

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 10 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో ఒకరికి పాజిటివ్ వచ్చినట్టు టెస్టుల నిర్వాహకుడు మనోహర్ తెలిపారు.ఆర్టీపీసీఆర్ టెస్టులు 10 మందికి నిర్వహించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: మియాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఓల్డ్ ముంబాయి రోడ్డు ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చందానగర్ మెయిన్ రోడ్డు, బీహెచ్ఇఎల్ ఏరియా, వేముకుంట, ఓల్డ్ ముంబాయి రోడ్డు ప్రాంతాలు, సురక్ష ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యానగర్, సురక్ష ఎన్‌క్లేవ్, సాయ ఎన్‌క్లేవ్,రాజేందర్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

11కేవీ రెడ్డి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా..

శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు రెడ్డి కాలనీ, శాంటియా స్కూల్ ఏరియా, బీకే ఎన్‌క్లేవ్, టీఎస్ఆర్‌టీసీ బస్టాప్ ప్రాంతాలు, 11కేవీ దత్త సాయినగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం గంటల నుంచి 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అరబిందో కాలనీ, శ్రీ రంగపురం కాలనీ, దత్తసాయినగర్ కాలనీ, బాలాజీనగర్, బాలాజీ అపార్ట్‌మెంట్స్, లక్కీ రెస్టారెంట్ బ్యాక్ సైడ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ హరిసింగ్ ఓ ప్రకటనలో తెలిపారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ ప్రాంగణంలో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్' నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి 'ది పవర్ ఆఫ్ సైలెన్స్' అనే అంశంపై హోమియోపతి ఫిజీషియన్ డాక్టర్ బికె శ్రీలత ఉపన్యాసం ఇస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23001234లో సంప్రదించవచ్చు.

జలమండలి అధికారుల వివరాలు..

హఫీజ్‌పేట్ : హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి శేరిలింగంపల్లి డివిజన్‌లో మంచినీటి, సివరేజ్ సమస్యలు ఉంటే కింద పేర్కొన్న అధికారులకు తెలియజేయవచ్చు.

శేరిలింగంపల్లి డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ : 9989989535

మాదాపూర్ సబ్ డివిజన్..

పీ.జె. శ్రీనారాయణ (డీజీఎం, మాదాపూర్) : 9989988850

బి. యాదయ్య (మేనేజర్, మాదాపూర్) : 9154297400

నరేందర్‌రెడ్డి (మేనేజర్, గచ్చిబౌలి) : 7331185784

అభిషేక్ (మేనేజర్, నల్లగండ్ల) : 9154867438

సందీప్ కుమార్ (మేనేజర్, కొండాపూర్) : 9550731232

విక్రమ్‌రెడ్డి (మేనేజర్, డోయన్స్) : 8096477465

చందానగర్ సబ్ డివిజన్ ..

టి. నాగప్రియ (డీజీఎం, మియాపూర్) : 9989996001

వి. సాయిచరిత (మేనేజర్, మియాపూర్) : 9154866702

ఎస్‌వీఎస్ సుబ్రమణ్యం రాజు (మేనేజర్, చందానగర్) : 9989989045

వై.సునీత (మేనేజర్, దీప్తిశ్రీనగర్) : 9154867431

పూర్ణేశ్వరి(మేనేజర్, హఫీజ్‌పేట్) : 7331185747

ఆర్సీపురం సబ్ డివిజన్..

శివకృష్ణ (డీజీఎం) : 7337350848

ఎం.జనార్ధన్ (మేనేజర్, ఆర్సీపురం) : 9989991590

వి.ప్రవీణ్‌కుమార్ (మేనేజర్, పటాన్‌చెరు) : 8790011977

మంచినీటి ట్యాంకర్ కోసం : 155313

వాహన తనిఖీలు : 8 బైక్‌లు స్వాధీనం

గచ్చిబౌలి: వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన డాక్యుమెంట్లు లేని 8 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని గచ్చిబౌలి సీఐ గోనె సురేష్ తెలిపారు. గురువారం కొండాపూర్‌లోని కాంతివనం వద్ద రెండు గంటల పాటు తనిఖీలు నిర్వహించి డాక్యుమెంట్లు లేని బైక్‌లను సీజ్ చేశారు. సరైన డాక్యుమెంట్లు చూపిస్తే బైక్‌లు ఇస్తామని సీఐ స్పష్టం చేశారు.

ఇఫ్తార్ విందు



హఫీజ్‌పేట్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. శేరిలింగంపల్లిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్‌లోని పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి పీసీసీ ప్రతినిధి సత్యంరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిప్పు.. నిర్లక్ష్యం చేస్తే ముప్పు

- అగ్ని ప్రమాదాలపై అందరికీ అవగాహన ఉండాలి
- మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తోట జగన్మోహన్



మాదాపూర్ ఫైర్ స్టేషన్



అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్మోహన్, సిబ్బంది

మాదాపూర్: అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. దానిని ఉపయోగించడంలో ఏ మాత్రం పొరపాటు చేసిన భారీ ప్రమాదం కలుగజేస్తుంది. చిన్న నిప్పు రవ్వను అలక్ష్యం చేసినా ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగించవచ్చు. అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాద సమయంలోనే కాకుండా వరదలు, రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా ప్రజలకు సేవచేయడానికి సిద్ధంగా ఉంటుంది. ప్రాణనష్టం జరుగకుండా చూడడం ప్రధాన కర్తవ్యమని మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తోట జగన్మోహన్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలు, అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలుపుతూ టి.జగన్మోహన్‌తో ఇంటర్వ్యూ...

ప్రశ్న. విద్యుత్ ద్వారా సంభవించే అగ్నిప్రమాదాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

జ: బిఐఎస్ స్టాండర్డ్ ఎలక్ట్రిక్ ఉపకరణాలను మాత్రమే అన్ని ప్రదేశాలలో ఉపయోగించాలి. విద్యుత్ మరమ్మతులను క్వాలిఫైడ్ ఎలక్ట్రీషియన్‌తో మాత్రమే చేయించాలి. అతుకుల విద్యుత్ తీగలను, లూజు వైరింగ్‌ను ఉపయోగించకండి. విద్యుత్ ద్వారా నడిచే రిఫ్రిజిరేటర్‌లను, ఒవెన్‌లను కిచెన్‌లో ఉంచకూడదు. వాటికి ధారాళమైన గాలి, వెలుతురు ఉన్న చోట మాత్రమే ఉంచాలి. ఎలక్ట్రిక్ వైర్లను చాపల కింద, కార్పెట్ల కింద వేయకుండా చూడాలి. వాటిని తొక్కితే షార్ట్‌సర్క్యూట్ ఏర్పడే ప్రమాదముంది. ఇంటి నుంచి ఎక్కువ సమయం బయటికి వెళ్ళవలసి వస్తే విద్యుత్ సరఫరా నిలిపివేసి వెళ్ళాలి. ఇలాంటి జాగ్రత్తలను తీసుకంటే ప్రమాదాలను నివారించవచ్చు.

ప్ర :అగ్నిప్రమాదం జరిగితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

జ: మొదటగా ఫైర్ అలారమ్ మోగించాలి. లిఫ్టను వాడకుండా మెట్ల మార్గం ద్వారా వెళ్ళాలి. ఫైర్ అలారం విన్నట్లయితే గాబరాపడకుండా దగ్గరలో ఉన్న మెట్ల ద్వారా, దగ్గరి దారి వద్ద నుండి బయటికి వెళ్ళాలి. ఎవాక్యూయేషన్ ప్లాన్‌ను అనుసరించాలి. ఫైర్ సూపర్‌వైజర్ల సూచనలను అనుసరించాలి. అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్‌లో విలువైన వస్తువుల కోసం లోపలికి వెళ్ళకూడదు. ఒకవేళ పొగలో చిక్కుకుపోతే ముఖాన్ని తడి కర్చీఫ్‌తో కాని, టవల్‌తో గాని కవర్ చేసుకుంటూ నేలపై ఎగ్జిట్ వైపు పాకుతూ బయటికి రావాలి. పొగపై భాగంలో ఎక్కువగా, కింది భాగంలో తక్కువగా ఉంటుంది. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కి డయల్ చేయాలి.

ప్ర: అగ్నిమాపక వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం..

జ: అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరచడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం. ప్రధాన కూడలిల వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తాము. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి విక్టోరియా డాక్ యార్డ్‌లో ఒక నౌకలో అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక నౌకదళ సిబ్బంది స్మారకార్థం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నాము.

ప్ర: అగ్నిప్రమాద నివారణ పద్ధతుల గురించి వివరించండి

జ: ఇళ్లలో వస్తువులను అల్మారాలలో సక్రమంగా ఉంచాలి. చిన్నపిల్లలకు, అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర మండే పదార్థాలను ఏవీ అందుబాటులో ఉంచరాదు. కాల్చిన సిగరెట్‌లను, బీడీలను, అగ్గిపుల్లలను పూర్తిగా ఆర్పి జాగ్రత్తగా పారేయాలి. స్కూల్స్, మాల్స్, ఆస్పత్రులలో ఆర్‌సీసీ లేదా కాంక్రీట్ స్లాబ్‌లను మాత్రమే పై కప్పుగా వాడాలి. సెల్లార్‌ల నందు అటోమేటిక్ స్ప్రింక్లర్స్‌ను వాడాలి. గోదాములు, గిడ్డంగుల స్టాకుకు చెక్క స్లీపర్లపై మాత్రమే నిల్వ చేయాలి. నిల్వ మధ్యలో గ్యాంగ్‌వే, క్రాస్ సెక్షన్‌లను ఉంచాలి. తాత్కాలిక నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాలు, కర్మాగారాలలో ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

ప్ర: మాదాపూర్ ఫైర్ స్టేషన్‌లో ఎంతమంది సిబ్బంది, వాహనాలు అందుబాటులో ఉన్నాయి.?

జ: స్టేషన్‌లో 30 మంది సిబ్బంది ఉన్నారు. వాహనాలు బ్రోంటో స్కై లిఫ్ట్, మల్టీ పర్పస్ టెండర్, వాటర్ బ్రౌజర్, రిస్క్ టెండర్ , మిస్ట్ బుల్లెట్, మిస్ట్ టెండర్‌లు, సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు

అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి.జగన్మోహన్ అన్నారు. మాదాపూర్ ఫైర్‌స్టేషన్ ఆఫీస్‌లో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో నైపుణ్యత కనబరిచిన సిబ్బందిని ప్రశంసించారు. అగ్నిప్రమాద సమయంలో సాంకేతిక పరికరాల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు.

23న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష

రాయదుర్గం: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కోసం ఈనెల 23వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని గౌలిదొడ్డి గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శారద గురువారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ ప్రవేశ పరీక్ష శేరిలింగంపల్లిలోని గౌలిదొడ్డి నుంచి జర్నలిస్ట్ కాలనీకి వెళ్ళే రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల/పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ,ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9.30గంటలకే చేరుకోవాలని ఆమె సూచించారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షా కేంద్రంలో మంచినీటి సౌకర్యంతో పాటు మందులు కూడా సిద్ధంగా ఉంచినట్లు ఆమె వివరించారు. ఈ పరీక్షా కేంద్రంలో 480 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయనున్నారని అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

'ఎటువంటి అభివృద్ధి జరగలేదు'

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మాధవినగర్, విజయనగర్ కాలనీ, నవోదయకాలనీల్లో గురువారం బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. అభివృద్ధి జరగాలంటే నాయకులు ప్రజల్లో ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామరాజు, నరేందర్‌రెడ్డి, కుమార్ యాదవ్, రవీందర్‌రావు, కమలాకర్‌రెడ్డి, నర్సింగ్ యాదవ్, నర్సింగ్‌రావు, సీతారామరాజు, నరేష్, గణేష్, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, సందీప్‌గౌడ్, అనిత, మునిషా, విమల పాల్గొన్నారు.

సరుకులు అందజేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నిరుపేదలకు అండగా ఉంటానని ఏకే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు షేక్ అబ్దుల్ ఖదీర్ అన్నారు. గురువారం రామచంద్రాపురం పట్టణంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను ముస్లిం పేదలకు అందజేశారు.

చెరువుల సంరక్షణకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

- రూ.32.06 కోట్లతో అభివృద్ధి
- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్: చెరువులను కాపాడే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గంగారం పెద్ద చెరువు సుందరీకరణ, అభివృద్ధిపై మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హెచ్ఎండీఏ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువును రూ.13 కోట్లతో, చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం పెద్ద చెరువును రూ.19.06 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరువు మధ్యలో హై ల్యాండ్ నిర్మించాలని,దీని వలన చెరువు అందాలు తిలకించడానికి, పక్షులు సేద తీరడానికి ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ అధికారులు, ఈఈ పద్మ, డీఈ జగన్మోహన్, ఏఈ జీవన్‌రెడ్డి, ఏఈ శివకుమార్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ సంపత్, బీఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగలూ వెలుగులు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో స్ట్రీట్ లైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పగలు కూడా వెలుగులు విరజిమ్ముతున్నాయి. నల్లగండ్ల నుంచి గోపన్‌పల్లి వెళ్లే ప్రధాన రోడ్డులో గోదావరి కట్స్ ఎదురుగా ఉన్న లైట్లు నిరంతరం వెలుగుతుండటంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ దుబారాను అరికట్టాలని కోరుతున్నారు.



సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



మాట్లాడుతున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి,

రాయదుర్గం: కాలనీల్లో సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ప్రవేశ పెట్టిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ పబ్లిక్ గ్రీవెన్స్ డిస్పోజల్ కార్యక్రమంను గురువారం టెలికామ్‌నగర్, రాయదుర్గంలోని ముస్లిం బస్తీ, ఇండ్లబస్తీ, హరిజన బస్తీ, కట్టెల బస్తీ, మాలబస్తీలో నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్, అధికారులు, స్థానికులతో ముఖాముఖి చర్చించి కాలనీల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు, అధికారుల మధ్య సమన్వయం మరింత పెరుగుతుందని, ఇది సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ నరేందర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ జలందర్‌రెడ్డి, ఎంటమాలజీ ఏఈ కిరణ్, రాయదుర్గం ఎస్ఐ వెంకటేష్, ఏఎస్ఐ దేవేందర్, హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, కాలనీలు, బస్తీల అధ్యక్షులు, ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణపై ప్రచారం



ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఐ రవీందర్, ఎస్ఐ సురేందర్ రెడ్డి తదితరులు

గచ్చిబౌలి: వేసవి సెలవుల్లో జరిగే దొంగతనాల నివారణపై ఆటోలో లౌడ్ స్పీకర్ ద్వారా కాలనీలు, బస్తీలలో గచ్చిబౌలి పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 23 నుంచి జూన్ మొదటి వారం వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. వేసవి సెలవుల్లో ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశముందని ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని సీఐ సురేష్ తెలిపారు. ఊర్లకు వెళ్లే వారు బంగారు, వెండి ఆభరణాలు, డబ్బు బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన ద్వారానికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ అమర్చుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, కాలనీలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు కాల్ చెయ్యాలని సూచించారు. న్యూస్‌పేపర్, పాల ప్యాకెట్లు డోర్ వద్ద వేయకుండా ముందే డెలివరీ బాయ్‌లకు ముందే సమాచారం ఇవ్వాలన్నారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని కాలనీలలో చోరీలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

తప్పనిసరిగా పార్కింగ్ స్థలం ఉండాలి

- ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్

కేపీహెచ్‌బీ కాలనీ: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని హైదర్‌నగర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మండపంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హాస్టళ్ల వద్ద పార్కింగ్ విషయంపై కేపీహెచ్‌బీ కాలనీ హాస్టల్ యజమానులతో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్ మాట్లాడుతూ హాస్టల్ యజమానులు సెల్లార్‌ను కిచెన్‌గా వినియోగించుకోవటం సరికాదన్నారు. తద్వారా హాస్టల్స్‌లో ఉండేవారు తమ వాహనాలను రోడ్లపక్కనే నిలుపుతున్నారని దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. ఇందుకు హాస్టల్ యజమానులు వారి కిచెన్‌ను సెల్లార్‌ల నుంచి పై అంతస్థుకు మార్చుకోవాలని సూచించారు. హాస్టల్ యజమానులు, అద్దెకు ఉండే వారి వాహనాల పార్కింగ్ కోసం తప్పని సరిగా పార్కింగ్ స్థలాలను కలిగి ఉండాలన్నారు. తగినంత స్థలం లేకపోతే దగ్గరలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలి : ఆర్డీఓ నాగేశ్

పటాన్‌చెరు టౌన్: తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలని, ప్రస్తుతం ఎన్నికల సంవత్సరమని ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని ఆర్డీఓ నాగేశ్ అన్నారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 జనవరిలో ప్రచురించిన ఓటరు జాబితాను పరిశీలించి మార్పులు, చేర్పులు, రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ఓటరుగా నమోదు ఉంటే తొలగించాలని సూచించారు. నియోజకవర్గంలో ఫోన్ సిమిలర్ సంబంధించి 172 ఓటర్లు తొలగించడం జరిగిందని, తొలగించిన జాబితాను పునః పరిశీలించాలన్నారు.

నాలా పనుల్లో వేగం పెంచాలి



సాయివైభవ్ కాలనీలో నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, అధికారులు

రాయదుర్గం: వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి నాలాల విస్తరణ పనులు పూర్తి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదేశించారు. గచ్చిబౌలి డివిజన్‌లోని సాయివైభవ్ కాలనీలో రూ.26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సాయివైభవ్ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అశోక్‌రాజు, ప్రధాన కార్యదర్శి పద్మావతి, కాలనీవాసులు అప్పారావు, దిలీప్, సుధాకర్, బాబు, కృష్ణ, వెంకట్‌రావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలి

పటాన్‌చెరు టౌన్: అగ్ని ప్రమాదాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పటాన్‌చెరు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జన్యా నాయక్ అన్నారు. గురువారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా అగ్నిప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరికరాల పనితీరు గురించి అవగాహన కల్పించారు.

మెడికవర్‌లో ఈ–కన్సల్ట్ సేవలు ప్రారంభం



ఈ-కన్సల్ట్ సేవలను ప్రారంభించిన డాక్టర్ శరత్‌రెడ్డి తదితరులు

మాదాపూర్: మారుమూల ప్రాంతాల ప్రజలకు సత్వర వైద్యం అందించడానికి ఈ–కన్సల్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడి నుంచైనా మెరుగైన చికిత్సను పొందవచ్చన్నారు. గురువారం మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవల ద్వారా ఎప్పుడైనా ఎక్కడ నుంచైనా వైద్యులతో మాట్లాడవచ్చని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ ఈ–హెల్త్, ఈ–కన్సల్టేషన్ డిజిహెల్త్ సర్వీసెస్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కన్సల్టేషన్ నెట్‌వర్క్‌లో ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్‌లు, మెడికల్ రూమ్‌లు, గేటెడ్ కమ్యూనిటీ ప్రాంగణాల్లో స్పోక్ సెంటర్లు ఉంటాయని బిజినెస్ చీఫ్ మహేశ్ దెగ్లూర్కర్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్‌కై లాసం, డాక్టర్ శ్రీనివాస్ జూలూరి, డాక్టర్ కమల్‌కిరణ్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, బాలాజీ, కృష్ణ కిరణ్, ప్రతాప్‌వర్మ, సెంటర్ హెడ్ మాతప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

జలమండలి ఎండీకి ఎమ్మెల్యే వినతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ, భారతీనగర్ డివిజన్‌లలో మంచినీటి సరఫరా, బిల్లు విషయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం జలమండలి ఎండీ దానకిషోర్‌కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీనగర్ కాలనీలోని హెచ్ఐజీ కాలనీలో ప్రస్తుతం బల్క్ కనెక్షన్ నుంచి వ్యక్తిగత కనెక్షన్ ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో పెండింగ్‌లో ఉన్న మంచినీటి బిల్లులను వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించాలని కోరారు. తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్‌లలో జలమండలి ద్వారా నీటి సరఫరా జరుగుతుండగా, వెలిమెల, ఈదులనాగుపల్లి, కొల్లూర్ ప్రాంతాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా జరుగుతుందన్నారు. జలమండలి ద్వారా నీటిని సరఫరా చేసి ప్రతీ కనెక్షన్‌కు మీటర్ బిగించాలని కోరారు. ఈ విషయంలో జలమండలి ఎండి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తెల్లాపూర్ కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, నాగరాజు, శ్రీశైలం, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, నాయకులు ఆదర్శ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

మల్లికార్జున్ నగర్ కాలనీలో ముఖాముఖి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో గురువారం ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేశ్, జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ బాలయ్య పాల్గొన్నారు. కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి, బబూరుగడ్డ నగేష్, కాలనీవాసులు విఠల్, బాల్‌రెడ్డి, అరుణ్ సింగ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.